ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 25 అక్టోబరు , 2026 | పేజీలు : 6


## మట్టికుప్పల్లో మంచినీటి పంపు!



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఒకప్పుడు ప్రజల నీటి అవసరాలు తీర్చిన చేతిపంపులు నేడు కనుమరుగవుతున్నాయి.వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల చేతిపంపులు అసంపూర్తిగా మిగిలిపోగా,మరికొన్ని చోట్ల పనిచేయక అధ్వానంగా మారాయి. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో నీటి అవసరాలు పెరుగుతున్నా వనరుల నిర్వహణపై నిర్లక్ష్యం కనిపిస్తోంది. నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులో ఏవీఎం పాఠశాల సమీపంలో చేతిపంపు మట్టిలో కూరుకుపోయి దుస్థితికి చేరింది.దీనిపై మున్సిపల్ ఏఈ గౌతమ్‌ను వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి రాలేదని,వెంటనే మట్టిని తొలగించి మరమ్మతులు చేయించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## నిలిచిపోయిన వైద్య సేవలు

# రోగుల అవస్థలు

### ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మెకు నేటికి 13 రోజులు - పట్టించుకోని ప్రభుత్వం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల నిరవధిక సమ్మెఆదివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఉద్యోగుల ఆందోళన కొనసాగుతోంది.సమ్మె కారణంగా వైద్య సేవలు నిలిచిపోయి రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17,541 మంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఉండగా,నల్లగొండ జిల్లాలో 838 మంది అటెండర్ నుంచి మెడికల్ ఆఫీసర్ వరకు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో సేవలు అందిస్తున్నారు.కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందించిన వీరు,గత 20 ఏళ్లుగా ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, క్యాడర్ ఫిక్సేషన్ చేయాలని,హెల్త్ కార్డులు, ఆరోగ్య బీమా, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు.2018 నుంచి పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలు,1195 జీవో ప్రకారం వేతనాలు, ఏటా 5 శాతం వేతన పెంపు, 35 క్యాజువల్ సెలవులు, మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు,కారుణ్య నియామకం తదితర డిమాండ్‌లతో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షలు చేస్తున్నారు.

**సేవలకు విఘాతం:** సమ్మె కారణంగా టీకా కార్యక్రమాలు, తల్లీబిడ్డల ఏఎన్‌సీ,పీఎన్‌సీ సేవలు,ఎన్‌సీడీ సేవలు నిలిచిపోయాయి.గర్భిణులు,బాలింతలు,దీర్ఘకాలిక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,హెల్త్ సెక్రటరీ క్రిస్టినా దృష్టికి సమస్యలు తీసుకెళ్లినా ఫలితం లేదని జేఏసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు ఏఐటీయూసీ, సిపిఐ,బీజేపీ,బీఆర్ఎస్ తదితర పార్టీలు, ప్రజా, కార్మిక సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి.

**సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి: డాక్టర్ గాలి రాంబాబు**



ఒకే రకమైన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల మధ్య వేతన వ్యత్యాసాలు లేకుండా సమాన పనికి సమాన వేతన సూత్రాన్ని అమలు చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గాలి రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు.కనీస వేతన నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించి, పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**వార్షిక ఇంక్రిమెంట్లు, పీఆర్సీ బెనిఫిట్స్ వర్తింపజేయాలి: డాక్టర్ హరిప్రియ**



నేషనల్ హెల్త్ మిషన్‌లో గత పదేళ్లుగా సేవలు అందిస్తున్నానని, తనతో పాటు చాలా మందికి అప్పుడే ఉద్యోగం వచ్చిందని మెడికల్ ఆఫీసర్ : డాక్టర్ హరిప్రియ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఇయర్లీ ఇంక్రిమెంట్లు, లాయల్టీ బోనస్, పీఆర్సీ బెనిఫిట్స్ తమకు వర్తింపజేయడం లేదని,అతి తక్కువ జీతంతో పని చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉద్యోగ భద్రత కల్పించాలి: ఆలకుంట్ల ఉపేందర్**



ప్రజారోగ్య వ్యవస్థలో క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో కీలకంగా వ్యవహరిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు కనీస ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ట్రెజరర్ ఆలకుంట్ల ఉపేందర్ కోరారు. ప్రజలకు ఏళ్లుగా సేవలందిస్తున్నా సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల ఉద్యోగులే కాక ప్రజారోగ్య సేవలూ దెబ్బతింటున్నాయి. పభుత్వం తక్షణమే చర్చలు జరిపి పరిష్కరించాలి.

## కూరగాయల సాగుతో అధిక లాభాలు

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/నూతనకల్ :** ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న రైతులు ఆరుతడి పంటలైన కూరగాయలు సాగుచేసి అధిక లాభాలు పొందాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందించే రాయితీలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. నూతనకల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో రెండు ఎకరాల్లో వంగ, మునగ తోటలు సాగు చేస్తున్న బోయపల్లి సరోజ వ్యవసాయ క్షేత్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వంగ, మునగ సాగులో లాభనష్టాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన బిందు సేద్యం పరికరాలు ఎలా పనిచేస్తున్నాయి, ఎరువులను ఏ విధంగా అందిస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూరగాయల సాగు చేపడుతున్న రైతును అభినందించారు. అనంతరం అలుగునూరు శివారులో సాదు రామకృష్ణారెడ్డి 14 ఎకరాల్లో సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటను సందర్శించి సాగు విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి సన్యాసయ్య, జిల్లా ఉద్యానవన శాఖాధికారి తీగల నాగయ్య, జిల్లా



వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారి వి. ప్రమిత, తహశీల్దార్ హమీన్‌సింగ్, ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి దివ్య, విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## రక్తదానం మహాదానం

### జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.దేశం కోసం, ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని, వారి స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ రక్తదానం ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసిన అమ్మ ఫౌండేషన్ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులను ఎస్‌పిథ అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి రమేష్, ఎస్‌బి డిఎస్‌పి మల్లారెడ్డి, నల్లగొండ డిఎస్‌పి కె. శివరాం రెడ్డి,సీఐలు ఆదిరెడ్డి,నాగరాజు,శ్రీను నాయక్,మంజుల,ఆర్‌ఐలు సంతోష్, సూరపు నాయుడు, ఎస్‌ఐలు,పోలీస్ సిబ్బంది, అమ్మ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ బాధితులకు సహాయం అందించాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని 1వ, 2వ పట్టణ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లోని వివిధ విభాగాలను, కేసులకు సంబంధించిన స్వాధీన సామాగ్రిని, రిసెప్షన్ సెంటర్ల పనితీరును పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్, షీ టీమ్ భవన నిర్మాణ పనులను కూడా పరిశీలించి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలన్నారు. నిరంతర నిఘా, సమర్థవంతమైన పెట్రోలింగ్, సత్వర స్పందన ద్వారా ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ గోపికృష్ణ, ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.





## అన్నదానం మహాదానం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అన్నదానం మహాదానమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొరిశెట్టి లక్ష్మాది అన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సూర్యాపేట టౌన్ ఉపాధ్యక్షులు, సామాజిక సేవాతత్పరులు కక్కిరేణి చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా శనివారం సూర్యాపేట కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ కింద టిఎంఎన్ఎల్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేటలో అందరితో సన్నిహితంగా ఉండే నాయకులు, తమకు అత్యంత ఆప్తులైన కక్కిరేణి చంద్రశేఖర్ జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, గునగంటి సతీష్, జూలకంటి నాగరాజు, యామ సంతోష్, శ్రీరంగం రాము పాల్గొన్నారు.

## పాండుకు పరామర్శ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి బిఆర్ఎస్ నాయకులు వరికుప్పల పాండు ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స తీసుకొని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ శనివారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాండు ఇంటికి వెళ్ళి ఆయనను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైభాసా మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, చెన్నారం సర్పంచ్ తులసిరామ్, బషీర్, వెంకటేష్, తోటపల్లి వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డిప్యూటి సిఈవో మహాలక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమాన్ని, కాలువల్లో పూడికతీత పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలు సరైన పనులు చేసి శ్రమకు తగిన వేతనాన్ని పొందాలని సూచించారు. అనంతరం కూలీలకు రోజుకు 308 కూలి లభించే విధంగా అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో చేపట్టిన జలసిరి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి, విలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జి ఎంపిడివో నరేష్, టిఎ నూకల శ్రీధర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వీరయ్య, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.



## సాగుభూముల సంరక్షణపై రైతులు అవగాహన



**ప్రజాపక్షం/చివ్వెంల :** సాగుభూముల సంరక్షణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని కెవికె గడ్డిపల్లి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి. నరేష్ అన్నారు. శనివారం మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ క్లస్టర్ రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. సాగుభూముల సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ, నీటి వనరుల సద్వినియోగం ఎంతో ముఖ్యమన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ, కనీసం తమ కుటుంబ అవసరాల కోసం సురక్షిత పద్ధతుల్లో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసుకోవాలని సూచించారు. విచ్చలవిడిగా పురుగు మందులు, రసాయనిక ఎరువులు వినియోగించకుండా, భూసార పరీక్షల ఆధారంగా అవసరమైన ఎరువులు వాడాలని తెలిపారు. పశువుల ఎరువు, కంపోస్టు, పచ్చిరొట్ట ఎరువులతో నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని, పంట మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడటంతో పాటు చీడపీడల ఉధృతిని తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి కె. శ్రీశైలం, సర్పంచ్ గోగుల ఈదయ్య, పంచాయితీ కార్యదర్శి రమేష్, రైతులు పాల్గొన్నారు.

## నందిపాడు అండర్‌పాస్ బ్రిడ్జి మంజూరుపై ఎమ్మెల్యేకు ధన్యవాదాలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి అద్దంకి ప్రధాన రహదారిపై ఉన్న నందిపాడు జంక్షన్ వద్ద వాహనాల అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పోలగాని వెంకటేష్‌గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యేను నేరుగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిపాడు వద్ద నార్కట్‌పల్లి అద్దంకి బైపాస్ రోడ్డుపై తీవ్రమైన రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గడిచిన మూడేళ్ల కాలంలోనే ఈ ప్రమాదకర జంక్షన్ వద్ద సుమారు 18 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నందిపాడు గ్రామానికి, చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే ప్రజలకు, స్థానిక ఫంక్షన్ హాళ్లకు వెళ్లే వాహనదారులకు ఈ రహదారి దాటడం తీవ్ర ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పించి రూ.38 కోట్ల నిధులతో జీఓ కాపీని తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, వికలాంగుల సంఘం నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనీస వేతనం రూ.30వేలు అమలు చేయాలి



**ప్రజాపక్షం/నడిగూడెం:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్మికుల సేవలకు తగిన గుర్తింపు లభించడం లేదని మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ సుబాని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులతో పనిచేయించుకోవడమే తప్ప, వారి శ్రమకు తగిన వేతనం ఇవ్వకుండా చాకిరి చేయించుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానామా? అని ప్రశ్నించారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈనెల 26న నిర్వహించనున్న పంచాయతీ కార్మికుల చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుబాని మాట్లాడుతూ కనీస వేతనాన్ని నెలకు రూ.30వేలుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల పారిశుద్ధ్య నిర్వహణలో నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈనెల 26న నిర్వహించే చలో హైద్రాబాద్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పంచాయతీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిమట నాగరాజు, కమాలాకర్, మధుసూదన్, వెంకన్న, గురవయ్య, వెంకటమ్మ, వీరబాబు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## అక్షరాస్యతతోనే అభివృద్ధి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో నేరేడుచర్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదవడం, రాయడం వంటి ప్రాథమిక విద్యా నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు. విద్యా పట్ల అవగాహన పెంపొందించుకుని, దైనందిన జీవితంలో అక్షరాస్యతను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పట్టణంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు అక్షరాస్యత అవశ్యకతను వివరించారు. నిరక్షరాస్యులను గుర్తించి, వారికి చదవడం, రాయడం నేర్పేందుకు సంబంధిత సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అనంతరం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, డిఎంసి రమేష్‌నాయక్, టిఎంసి శ్వేత, మాజీ కౌన్సిలర్ రణపంగు నాగయ్య, టిఎల్ఎఫ్ ఆర్పీ సరిత పాల్గొన్నారు.



## రక్తదానంతోనే ప్రాణరక్షణ సాధ్యం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆపద సమయాల్లో ఉన్న రోగులకు, బాధితులకు సమయానికి రక్తాన్ని అందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం ఎంతో పుణ్యప్రదమైన కార్యక్రమని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి హాజరై ప్రారంభించారు. ముందుగా పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ రక్షణ, ప్రజల ప్రాణాల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు అమూల్యమైనవని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ పోలీస్ అధికారులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## నేల ఆరోగ్య పరిరక్షణతోనే సుస్థిర వ్యవసాయం




**ప్రజాపక్షం/తుంగతుర్తి :** నేల ఆరోగ్య పరిరక్షణతోనే సుస్థిర వ్యవసాయం చేయవచ్చని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కీటక శాస్త్రవేత్త డాక్టర్ ఆదర్శ్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తగూడెం గ్రామ రైతువేదికలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా నేల ఆరోగ్య పరిరక్షణ, భూసార పెంపుదల, సమతుల్య ఎరువుల వినియోగం, వాతావరణ మార్పుల ప్రభావాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. నేలలో సేంద్రీయ కర్భనం శాతం పెంపొందించడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, ఉపయోగకరమైన సూక్ష్మ జీవుల అభివృద్ధికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## దేవాలయానికి శాశ్వత పైపులైన్ ఏర్పాటు

**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో శ్రీ కోదండరామస్వామి దేవాలయానికి గత కొంతకాలంగా సరైన నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద నుంచి దేవాలయానికి శాశ్వత నూతన పైపులైన్ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ వేమూరి సత్యనారాయణ తెలిపారు. శనివారం పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 24న కోదండరామస్వామి కళ్యాణాన్ని పురస్కరించుకుని గ్రామంలో ప్రత్యేకమైన పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవసరమైనచోట వీధీ దీపాలు, రహదారుల వెంట గుంతలు ఉన్న చోట మట్టితోలకాలు, నీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ముదుంబై శేషాచార్యులు, వార్డు సభ్యులు అజీజ్‌మియా, మీసాల బిక్షం, కేశగాని కామేశ్వరి, వెంకన్న, చెరుపల్లి లింగయ్య పాల్గొన్నారు.





## విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌పై అవగాహన అవసరం

ప్రజాపక్షం/నడిగూడెం: విద్యార్థులు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎఎస్ఐ శ్రీనివాసరెడ్డి అన్నారు. శని వారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యా ర్థినులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించే విధులు, ఫిర్యాదుల స్వీక రణ, ఫిర్యాదుదారులతో పోలీసులు వ్యవహరించే తీరు, వివిధ రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్య లను ఎలా పరిష్కరిస్తారు. ఈ పరీక్షలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురు కుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపా ధ్యాయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోవాలి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసర్ల వెంకటేశ్వర్లు యువతకు సూచించారు. శనివారం ఆయన మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని యూత్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్‌తో కలిసి ముమ్మరంగా నిర్వహించారు. గుమ్మడవల్లి గ్రామ యువత ఎంతో ఆసక్తితో ఎంఎల్‌సి ఓట్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడ వల్లి ఉప సర్పంచ్ బచ్చనబోయిన శ్రీను, వార్డు సభ్యులు బొద్దుపల్లి నీరంజన్, షేక్ జహంగీర్, పెద్ది రాజు, సత్యనారాయణ, షేక్ చాంద్‌పాషా, విజయ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాపక్షం/మునగాల: రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను నవంబర్ 15, 16, 17, 18 తేదీల్లో నల్లగొండలో జరిగే సభలను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బుర్రి శ్రీరాములు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన మండల కమిటి సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతాంగ సాయుధ పోరాటాల గడ్డ మునగాల పరగాణం. రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ మండలం నుంచి రెండువేల మందిని రైతులను సమీకరించాలన్నారు. నవంబర్ 5 నుండి డప్పుల దళాలతో, కోలాట బృందాలతో కళాకా రులతో వాడవాడల నా పల్లె పల్లెన మహాసభల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందా చంద్రయ్య, స్టాలిన్‌రెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం, నాగిరెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుడు గుమ్మి చిన్న బక్కారెడ్డికి ఘన నివాళి



### వర్ధంతి సందర్భంగా స్మశానవాటికలో రూ.1.50 లక్షలతో అభివృద్ధి పనులు

ప్రజాపక్షం/చిట్యాల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు గుమ్మి చిన్న బక్కారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఏపూర్‌లో నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన కుమారులు గుమ్మి నర్సిరెడ్డి,గుమ్మి రంగారెడ్డి తమ తండ్రి జ్ఞాపకార్థం గ్రామ శివారులోని స్మశానవాటికలో రూ.1.50 లక్షల వ్యయంతో విద్యుత్ స్తంభాలు,లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు కాంక్రీట్ పనులు చేపట్టి,గోడలకు రంగులు వేయించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ హాజరై గుమ్మి చిన్న బక్కారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులు సైతం ఆయనకు ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో గుమ్మి చిన్న బక్కా రెడ్డి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. గ్రామంపై ఉన్న మమకారంతో ఆయన కుమారులు స్మశానవాటికలో విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు కాంక్రీట్ పనులు చేపట్టి,గోడలకు రంగులు వేయించడం అభినందనీయమన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుమ్మి నర్సిరెడ్డి, గుమ్మి రంగారెడ్డి, కోడలు గుమ్మి భాగ్య లక్ష్మి,మునిమనవడు హర్షిత్ రెడ్డి,గుమ్మి పెద్ద నర్సి రెడ్డి,జిల్లాల మసిరెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మికుల మెడకు ఉరి తాడులా మారిన జీవో నెం. 51

ప్రజాపక్షం/గుండాల; జీవో నెం. 51 మల్టీపర్పస్ వర్కర్స్ విధానం గ్రామ పంచాయతీ కార్మికుల మెడకు ఉరి తాడులా మారిందని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పరశురాములు అన్నారు. శని వారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయతీల్లో 50వేల మంది గ్రామ పంచా యతీ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా జీపి కార్మికులు సేవలు చేస్తున్నా రని 2019లో ప్రవేశపెట్టిన జీవో నెం. 51 ద్వారా ప్రతి కార్మికులు అన్ని రకాల పనులు చేయాలనే నిబంధన పెట్టడంతో ఇతర పనులపై నైపుణ్యం లేక అనేక జిల్లాలలో కార్మికులు మరణిస్తున్నారని మర ణించిన కార్మికులకు నష్టపరిహారం చెల్లించకపోవ డంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేని ఫెస్టోలో అధికారం చేపడితే జిపి కార్మికులను పర్మి నెంట్ చేసి వేతనాలు పెంచుతామని చెప్పి అధికారం



చేపట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను పట్టించుకోలేదని తక్షణమే జిపి కార్మికు లకు ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులను పర్మినెంట్ చేసి, వేతనాలు పెంచి, కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అక్టోబర్ 26న ఛలో హైదరాబాద్‌లో నిర్వహించే పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఎంపిడివో చంధీ రాణికి అందజేశారు. ఈకార్యక్రమంలో మహిళా కన్వీనర్ ఇందిర, యాదయ్య, గిరిబాబు, ఎల్లమ్మ, పద్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) : ఎల్ నినో ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్య క్షులు, సూర్యాపేట నియోజక వర్గ ఇంచార్జి ధర్మా ర్జున్ కోరారు. శనివారం తెలంగాణ జన సమితి అను బంధ రైతు సమితి జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి, పానుగోటి సూర్యనారాయణ ఆధ్వ ర్యంలో ఆత్మకూర్ మండలం దాసారం గ్రామంలో ఎండిపోయిన పైరు పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడిన కరువు పరిస్థితులను ఎదుర్కొనే దుకు ముందస్తు ప్రణాళికలను రూపొందించాల న్నారు. వానాకాలం సాగుచేసి నష్టపోయిన అన్ని రకాల పంటల రైతులను ఆదుకోవాలని కోరారు. యాసంగి ముందస్తుగానే అన్ని గ్రామాల్లో రైతులను చైతన్యవంతులని చేసి రైతులకు ఆరుతడి పంటలు వేయడానికి ప్రోత్సహించి అవకాశం లేని రైతులకు కరువుభృతి కింద ఎకరానికి రూ.20వేల ఇవ్వాలని కోరారు. ఆయన వెంట ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి గోపి, యువజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగు నాయక్, విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, బావమరి ఈశ్వ ర్‌సింగ్, మండల నాయకులు గొర్రె సైదులు, రాములు, సాంబ శ్రీనివాస్ రెడ్డి, నవీన్, ప్రవీణ్, మునిష్ నాయుడు పాల్గొన్నారు.

## రామారంలో ఐక్యరాజ్య సమితి దినోత్సవం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం రామారం గ్రామంలోని మం డల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఐక్య రాజ్య సమితి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి, దేశాల మైత్రి, అంతర్జాతీయ ఐక్యత గురించి విద్యార్థులకు



అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులు సుధాకర్, శ్రావణి, ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలి

ప్రజాపక్షం/చిట్యాల: ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు అరూరి శ్రీనులు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ముందు శనివారం రోజున కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో ధర్నా చేసిన అనంతరం అధికారులకు వినతి పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పంటను కోసి రోజులు గడుస్తున్నా పంటను అమ్ముకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించకపోవడం బాధాకరమన్నారు. కాలం లేక ధాన్యం కుప్పల దగ్గర పడిగాపులు కాస్తూ అనేక అవస్థలకు గురౌ తున్నారని, దళారీల బెడదతో నష్టాల పాలౌతున్నారని వారు ఆవే దన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐతరాజు నర్సింహ్మా, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, పాలమాకులు అర్జున్, బెలిజ మల్లయ్య, అరూరి సైదులు తదితరులు పాల్గొన్నారు

## పట్టభద్రులంతా ఓటరుగా నమోదు



ప్రజాపక్షం/చిట్యాల: శాసనమండలి ఎన్నికల కోసం పట్టభద్రు లంతా తమ ఓటును నమోదు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధి కార ప్రతినిధి పోకల దేవదాసు అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఓటు అర్హత కలి గిన పట్టభద్రుల ఉపాధ్యాయ సిబ్బందిని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ ఆధ్వర్యంలో ఓటు నమోదుపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఓటు నమోదు తమ భాధ్యతగా గుర్తించాల న్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పందిరి రమేష్, గుండెబోయిన సైదులు, దేశ పాక లతారాజేష్, గంటెపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో నూతన గది ప్రారంభం

ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకా రంతో నిర్మించిన నూతన గదిని గ్రామ సర్పంచ్ పాలెం మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ మోహన్‌రెడ్డిలు కలిసి శని వారం ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామానికి చెందిన ప్రముఖులు ముందుకు రావడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి వారు తోడ్పాటునందించాలన్నారు. ఇలాంటి సహకారాలు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించడా నికి దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. గది నిర్మాణం కోసం సహకారం అందించిన ఎన్ఆర్ఐ గుమ్మి జగదీశ్వ ర్‌రెడ్డి, గుమ్మి మోహన్‌రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.





## భూభారతి,భూ సర్వే ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం చండూర్ ఆర్డిఓ శ్రీదేవి రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భూభారతి పథకానికి సంబంధించిన ఫైళ్లతో పాటు భూ సర్వేకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ శాఖ పరిధిలో కొనసాగుతున్న భూ సంబంధిత పనుల పురోగతిని సమీక్షిస్తూ, రికార్డుల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.భూ సంబంధిత సమస్యలు,పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల వివరాలపై రెవెన్యూ సిబ్బందితో చర్చించారు. పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో తహసీల్దార్ అంబటి ఆంజనేయులు,డిప్యూటీ తహసీల్దార్ దోటి వెంకన్న, సర్వేయర్ రాణా ప్రతాప్ సింగ్, బషీర్, జీపీవోలు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువలో గుర్తుతెలియని మృతదేహం

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని శెట్టిపాలెం వద్ద సాగర్ ఎడమ కాలువలో గుర్తుతెలియని మృతదేహం కొట్టుకొస్తుండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.మృతదేహాన్ని చూసి స్థానికులు ఆందోళనకు గురయ్యారు.కొందరు ఈ ఘటనను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించగా, ఆ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసేందుకు చర్యలు చేపట్టారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మృతికి కారణం హత్యా ప్రమాదవశాత్తు జరిగిందా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు పూర్తి

**ప్రజాపక్షం/తిరుమలగిరిసాగర్:** తిరుమలగిరి గ్రామంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టింది.గ్రామంలోని హైస్కూల్ వెనుక నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ నుంచి మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పూర్తి చేశారు. పైప్‌లైన్ కోసం తవ్విన ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా పూర్తి చేయిస్తున్నారు.ఈ పనులను సర్పంచ్ పగడాల పున్నమ్మ, సైదులు, ఉప సర్పంచ్ ఇరిగి తిరుపతమ్మ శ్రీను,వార్డు సభ్యులు పసుపులేటి కృష్ణ, సత్రసాల వెంకటయ్య తదితర పాలకవర్గ సభ్యులు పర్యవేక్షించారు.



## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు నావంతు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫిజ్‌ఖాన్ చెప్పారు. శనివారం మిర్యాలగూడ పట్టణం ఎన్‌ఎస్పి క్యాంపులోని ఎంఆర్సిఆర్ స్మారక గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల్లో ఉన్న 36 పోస్టులకు గాను ప్రస్తుతం 4 పోస్టుల్లో మాత్రమే లైబ్రేరియన్లు ఉన్నారని తెలిపారు.ఖాళీగా ఉన్న పోస్టులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిల సహాయ సహకారాలతో త్వరలోనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిరుద్యోగ అభ్యర్థులకు, పాఠకులకు ఉచితంగా మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అదే తరహాలో వివిధ గ్రామాల నుండి ఉదయమే మిర్యాలగూడ గ్రంథాలయానికి వచ్చే 400 మంది పాఠకులకు దాతలు, ఎమ్మెల్యే సహకారంతో మధ్యాహ్న భోజనం అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 14 నుండి 20 వరకు జరగనున్న గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ, స్థానిక లైబ్రేరియన్ శ్యాంసుందర్ ప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో డిసిఎం బీభత్సం



### బీటెక్ విద్యార్థికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/తిప్పర్తి:** తాగిన మైకంలో డీసీఎం వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో ఓ యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన తిప్పర్తి మండలం కేశరాజుపల్లి సమీపంలో చోటుచేసుకుంది.తిప్పర్తి మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన మారగోని సతీష్ హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. శనివారం నల్లగొండకు బైక్‌పై వెళ్తుండగా కేశరాజుపల్లి వద్ద వెనుక నుంచి వస్తున్న ఏపిAP 29వి 2732 నంబర్ గల డీసీఎం వ్యాన్ అత్యంత వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది.డ్రైవర్ పూర్తిగా మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో సతీష్ కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి,పారిపోయేందుకు ప్రయత్నించిన బిసిఎం డ్రైవర్‌ను పట్టుకుని తిప్పర్తి పోలీసులకు అప్పగించారు.క్షతగాత్రుడిని హుటాహుటిననల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి,అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ ఘటనపై తిప్పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పొదుపుతోనే ఎల్ నినో ప్రభావాలను ఎదుర్కోవచ్చు

**ప్రజాపక్షం/కోదాడ:** నీరు, విద్యుత్ వంటి సహజ వనరులను పొదుపుగా వినియోగిస్తూ మొక్కలు నాటడం ద్వారా ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కోనేందుకు విద్యార్థులు ముందుండాలని కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. శనివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ఎల్ నినో ప్రభావాలు, పాఠశాల కార్యచరణ అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. వర్షాభావం, నీటి ఎద్దడి,అధిక ఉష్ణోగ్రతలు, అనారోగ్య సమస్యలు వంటి ఇబ్బందులను తొలగించేందుకు విద్యార్థులు పాఠశాల, ఇల్లు పరిసరాల్లో మొక్కలు నాటాలని సూచించారు. అవసరం లేనప్పుడు తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు ఆపివేయాలని, మద్యాహ్న భోజన సమయంలో నీటిని వృధా చేయవద్దని తెలిపారు. పాఠశాల ప్రాంగణాన్ని సింగిల్ యాజ్ ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని



పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో మదర్ ట్రీ వేపచెట్టు వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు నీటి పొదుపు, విద్యుత్ ఆదా వ్యర్థాల తొలగింపు, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు డి. మార్కేండేయ, జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ బడుగుల సైదులు, ఎం. చిన్నప్ప, యంగ్ ఎర్త్ లీడర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయపురి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీలు

**ప్రజాపక్షం/నందికొండ:** మిర్యాలగూడ ఎస్‌డీపీఓ జి.రవి శనివారం విజయపురి టౌన్ పోలీస్‌స్టేషన్‌తో పాటు నాగార్జునసాగర్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది పరేడ్‌ను సమీక్షించడంతో పాటు సిబ్బంది కిట్‌లను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను తనిఖీ చేసి,స్టేషన్‌తో పాటు సర్కిల్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన కేసు డైరీ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాల నిర్వహణ, రికార్డుల పరిశీలనతో పాటు సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు.



## ఖాళీలను భర్తీ చేయాలి

### ఇంచార్జీలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ, సినియర్ అసిస్టెంట్, జీపివో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఆర్ఐ, సినియర్ అసిస్టెంట్, జీపివో పోస్టులు ఖాళీగా ఉండడం వీరి స్థానాలలో ఇంచార్జీలతో నెట్టుకొస్తుండడంతో తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వచ్చిన పనులు జరగకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పొడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రజా పాలనలో ప్రజల సమస్యలకు దిక్కు లేకుండా పోయిందని తక్షణమే మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఖాళీలను భర్తీ చేసి ప్రజలకు మెరుగైన పాలనను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని, స్థానిక ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యను కోరారు.

## చీడపీడల కట్టడికి శాస్త్రవేత్తల సలహాలు



**ప్రజాపక్షం/నకిరేకల్** :మండలంలోని చందుపట్ల, గోరింకలపల్లి, మార్రూరు గ్రామాల్లో శనివారం ప్రొఫసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఏయూ) శాస్త్రవేత్తలు వివిధ పంటలను పరిశీలించారు. కంపసాగర్ వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్, హెడ్ డా. అనిల్‌కుమార్, సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ వి.శ్రీధర్, డాక్టర్ నళిని,హిమబిందు,మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానిమియా, వ్యవసాయ విస్తరణ అధికారి ఎండీ మోఫిన్ పర్యటించారు.చందుపట్లలో ప్రభాకర్ సాగు చేస్తున్న వరి, నర్సింగ్ వెంకటేశ్ నిమ్మతోటను, మార్రూరు, గోరింకలపల్లిలో వరి, పత్తి పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇమడపాక వెంకన్న, పుట్ట జానయ్య, పుట్ట వెంకన్న, రాము, గుండ్లపల్లి లక్ష్మణరావు, శ్రవణ్‌కుమార్,రవి,రాములు, శ్రీను, వెంకటేశ్ తదితర రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



**ప్రజాపక్షం/త్రిపురారం:** నల్లగొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లంపల్లి జానయ్య పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని అన్నారం, కామారెడ్డిగూడ, కంపాలపల్లి, కొణతాలపల్లి గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టభద్రులందరూ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి,మాజీ ఎంపీపీ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, గోపగాని శ్రీనివాస్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నరోత్తం రెడ్డి, బాలకృష్ణ, డ్రిప్ వెంకట్ రెడ్డి, రమణారెడ్డి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నా

**ప్రజాపక్షం/మర్రిగూడ:** హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాను జయప్రదం చేయాలని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రధాన సమస్యలైన కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పీఆర్సీ అమలు తదితర డిమాండ్ల సాధన కోసం ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.



## నీరు, విద్యుత్ వృథా చేయొద్దు

**ప్రజాపక్షం/చివ్వెంల :** ఎల్‌నినో పరిస్థితుల్లో నీరు, విద్యుత్‌ను వృథా చేయవద్దని మండల ప్రత్యేకాధికారిణి సులోచన రాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. పంటల సాగు విషయంలో రైతులు ఆరుతడి పంటలను వేసుకోవాలని లేదా అవసరమైతే పంట విరామం పాటించాలని కోరారు. సమావేశంలో గ్రామ సర్పంచులు తమ పరిధిలోని వివిధ సమస్యలపై అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. అనంతరం నీటి వనరుల రక్షణ, సంరక్షణను బాధ్యతగా భావిస్తూ అందరిచేత జల ప్రతిజ్ఞ చేయించారు. వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతాయని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసన మండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు. శనివారం పట్టణంలోని 33వ వార్డు కౌన్సిలర్ నాగుల వాసు వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన రహదారులు, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో పాత మున్సిపల్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్లగొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు నాగుల వాసు, గునగంటి హేమ సతీష్, కాంగ్రెస్ నాయకులు కోడి శివ, నిమ్మల లవన్, వల్లాల శేఖర్, రామసాని శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.



# ఏదుల నుండి డిండికి సాగునీరు...

### తెలంగాణ ప్రభుత్వం, సిఎం నిర్ణయం పట్ల హర్షం....సర్పంచ్ భాస్కర్‌రెడ్డి



**ప్రజాపక్షం/దేవరకొండ;** ఏదుల నుండి డిండి ప్రాజెక్టుకు 60 రోజుల పాటు రోజుకు 0.5టిఎంసిల చొప్పున 30టీఎంసిల నీటిని అందించాలని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల డిండి మండల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, సర్పంచ్‌ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింతలపూడి భాస్కర్‌రెడ్డి శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ డిండి ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేసి ఏదుల నుండి డిండి ప్రాజెక్టులోకి నీళ్ల లిఫ్ట్ చేయడం ద్వారా దేవరకొండ, మునుగోడు ప్రాంతాల్లో సాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు ఫ్లోరోసిస్ బాధిత ప్రాంతాలకు ఉపశమనం కలుగుతుందన్నారు. ప్రాజెక్టు పనులు పూర్తయితే మూడు లక్షల ఎకరాలకు పైగా సాగునీరు, ప్రజలకు తాగునీరు అందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కృషి చేసిన ఉమ్మడి జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో మాదిగలను విస్మరించిన ప్రభుత్వం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో మాదిగలకు స్థానం కల్పించకపోవడాన్ని ఖండిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం స్థానిక జడ్పీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ,కుల వ్యవసాయ పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఇందూరు సాగర్ మాట్లాడారు.జిల్లాలో జనాభా దామాషా ప్రకారం మాదిగలు 2,12,931 మందితో అత్యధికంగా ఉన్నారు.అయినా విజిలెన్స్ కమిటీలో వారికి స్థానం కల్పించకపోవడం తీవ్ర వివక్ష దళిత,గిరిజన,అణగారిన వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు ప్రజా సంఘాలుగా చట్ట ప్రకారం పోరాడిన చరిత్ర మాదిగలకు ఉంది. బాధితులకు న్యాయం చేయడానికి ఏర్పాటు చేసిన ఈ రాజ్యాంగబద్ధమైన ప్రతిష్టాత్మక కమిటీలో మాదిగ జాతిని మొత్తం విస్మరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కొండేటి మురళి మాదిగ,ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు దున్న శివ మాదిగ,చింత రామలింగయ్య,వెంకన్న పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం







**ప్రజాపక్షం/చింతలపాలెం :** పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా శనివారం పోలీస్ స్టేషన్ ఎదుట విద్యార్థులకు పోలీస్ ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ పరమేష్ విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, నేర పరిశోధన, నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు విధి విధానాలు, నేరాల పరిశోధన, నేరస్తులను గుర్తించ పద్ధతులు, సిసిటివి కెమెరాల ప్రాధాన్యతను తెలిపారు. పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా శనివారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, నేర పరిశోధన, నేరాల చేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్‌ఐ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్ విధి విధానాలు, నేరాల పరిశోధన, నేరస్తులను గుర్తించే పద్ధతులు, సిసిటివి కెమోరాల ప్రాధాన్యత, మహిళలు విద్యార్థులు, బాలల రక్షణలో పోలీస్ శాఖ పాత్రపై వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతికి ఐరాసే దిక్సూచి




**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రపంచ శాంతి పరిరక్షణలో ఐక్యరాజ్యసమితి కృషి మరువలేనిదని రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు జి.మధుసూదనరెడ్డి అన్నారు.శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర,చరిత్ర విభాగాల ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలను యుద్ధాల నుంచి రక్షించి,ప్రపంచ శాంతిని నెలకొల్పడంలో ఐరాస కీలక పాత్ర పోషిస్తోందన్నారు. చరిత్ర అధ్యాపకుడు ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం, విద్యారంగాల్లోనూ పలు దేశాలకు ఐరాస సహాయ సహకారాలు అందిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో శాంతి స్థాపనకు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసచారి,హరిత,డాక్టర్ శంకర్,రవీందర్,నరసింహచారి,ఉపేందర్,ఉదయ్‌కుమార్,రేష్మ,కార్యాలయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలని సర్పంచ్ బొల్లెపల్లి రామనాథన్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని కీతవారిగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, పట్టభద్రుల ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. జూన్ 20, 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, బిటెక్ పట్టభద్రులు, ప్రభుత్వ ఉద్యోగులు అర్హత నిబంధనలను పరిశీలించి నవంబర్ 6వ తేదీలోపు కొత్త ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపుకోసం పట్టభద్రులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు ఆనంద్‌బాబు, పిడమర్తి అంజి, బడేటి లింగయ్య, వేములూరి నాగేంద్రచారి, కాట్రేవుల అంజి, చింతమళ్ల అశోక్, షేక్ సైదా హుస్సేన్, గుండు రమేష్ పాల్గొన్నారు.

## రామయ్యకు ఘనంగా నివాళులు



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండల మండల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని హాస్పిటల్ భవనానికి కావలసిన 2 ఎకరముల భూమిని ఉచితంగా దానం చేసిన భూతరాజు రామయ్య 45వ వర్ధంతిని శనివారం చండూరు ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ మాస రాజు వైద్య సిబ్బందితో కలిసి భూతరాజు రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ మాస రాజు మాట్లాడుతూ చండూరు పరిసర ప్రాంత పేద ప్రజల వైద్య సేవలను దృష్టిలో పెట్టుకొని అప్పట్లోనే హాస్పిటల్‌కు 2 ఎకరముల భూమిని ఉచితంగా దానం చేసిన ఆదర్శప్రాయుడు , మహానీయులు భూతరాజు రామయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూతరాజు వెంకటేశం, యాదయ్య, నారాయణ, భూతరాజు స్రవంతి, రమేష్, మురళి, వేణు, రామకృష్ణ, మణికంఠ, భూతరాజు హేమన్స్, పగిళ్ల స్రవంతి, రెవల్లి వెంకటేశ్, కొమ్మనపల్లి దశరథ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/దేవరకొండ;** పోలీసు అమరవీరుల 67వ సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ సబ్ డివిజన్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ సహకారంతో శనివారం దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిభిరాన్ని దేవరకొండ డిఎస్పి శ్రీనివాస్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్ల రక్త దానం మిన్న అని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్‌లను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో సిఐ వెంకట్‌రెడ్డి, సూపరింటెండెంట్ రవిప్రకాష్, డిఎస్‌ఏ అధ్యక్షులు ఎన్‌విటి, డా. కృష్ణ, లైన్స్ క్లబ్ అధ్యక్షులు జంగయ్య, ఎస్‌ఐలు రాజు, నారాయణ రెడ్డి, లోకేష్, శ్రీధర్‌గౌడ్, సురేష్, సందీప్, రవి, కౌన్సిలర్లు సాయి చంద్రగౌడ్, అజయ్‌చంద్ర, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# పట్టపగలే స్తంభాలపై వెలుగుతున్న వీధి దీపాలు

..ప్రజాధనం వృథా

**ప్రజా పక్షం/నకిరేకల్ :** రాష్ట్రంలో విద్యుత్తు కొరత తీవ్రంగా ఉంది. యూనిట్‌కు రూ.15 చెల్లించినా దొరకని పరిస్థితి. విద్యుత్తును వృథా చేయొద్దు.. అవసరమైన మేరకే వాడుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో పగటిపూట లైట్లు వాడొద్దు. ఏసీలు, ఫ్యాన్ల వినియోగాన్ని తగ్గించాలి. ప్రతి ఒక్కరూ విద్యుత్తును పొదుపుగా వినియోగించాలి. ముఖ్యమంత్రి ఇంత తీవ్రంగా హెచ్చరిస్తున్నా నకిరేకల్ పట్టణంలో మూసి రోడ్డు, తిప్పర్తి రోడ్డు, పట్టణంలో అనేక కాలనీలో పాటు నకిరేకల్ మండల లోని అనేక గ్రామాల్లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి.నియంత్రించే నాథుడే కరవయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యుల నుంచి ముక్కుపిండి పన్నులు, రుసుములు వసూలు చేసే మున్సిపాలిటీ అధికారులు. గ్రామపంచాయతీ పాలకవర్గాలు కార్యదర్శులు. ప్రజాధనం వృథా అవుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్తు వినియోగాన్ని నియంత్రించకపోవడం వల్లే గ్రామాలు, పట్టణాల్లో వేలాది రూపాయల బకాయిలు పేరుకుపోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**మూడో తీగతో పరిష్కార యత్నం**

ఈ విషయంపై నకిరేకల్ మున్సిపల్ ఏఈ గౌతమ్ ని వివరణ కోరగా.. వీధి దీపాలు పగటిపూట వెలుగుతున్నది వాస్తవమేనని, సమస్య తమ దృష్టిలో ఉందని తెలిపారు. వీటి నియంత్రణకు అదనపు విద్యుత్తు తీగ అవసరమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో 10 కిలోమీటర్ల మేర మూడో తీగ ఏర్పాటు కోసం అంచనాలు సమర్పించాలని



కోరుతూ మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్ ఈ నెల 24న టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులకు లేఖ రాశారు. అంచనాలు అందిన తర్వాత నిధులు కేటాయించి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.

# మార్కెట్ కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు!

## తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్‌సిలకు రిజర్వేషన్ ఖరారు?

## ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ ఆశావాహుల ప్రదక్షిణలు!

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల నూతన పాలకవర్గాల ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పదవిపై ఆశావాహుల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుత పాలకవర్గం పదవి కాలం ఈనెల 5వ తేదీతో ముగియడంతో నూతన పాలకవర్గం ఏర్పాటుపై చర్చలు జోరందుకున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మెల్యే తరువాత ప్రాధాన్యత కలిగిన పదవిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి గుర్తింపు ఉండటంతో ఈ పదవిని దక్కించుకునేందుకు పలువురు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**చైర్మన్ పదవిపై చింతకుంట్ల బాబు ఆశలు...**



తుంగతుర్తి మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి చింతకుంట్ల బాబు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, 2009లో వార్డు సభ్యుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, అనంతరం 2013లో ఎంపిటిసిగా విజయం సాధించారు. ఆ సమయంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికి రావులపల్లిలో అధికార పార్టీకి ధీటుగా పోరాడి ఎంపిటిసిగా గెలుపొందినట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మండల జనరల్ సెక్రటరీగా, సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్న చింతకుంట్ల బాబు గతంలో మండల అధ్యక్ష పదవిని ఆశించినప్పటికి ఆ అవకాశం దక్కలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత మార్కెట్ కమిటి చైర్మన్ పదవి తనకు లభిస్తుందనే ఆశాభావంతో ఆయన ఉన్నట్లు సమాచారం.

**ఎమ్మెల్యే ఆశీస్సులపై ధీమా...**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆశీస్సులతో ఈసారి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తనకు దక్కుతుందని చింతకుంట్ల బాబు ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. అయితే చైర్మన్ పదవికి సంబంధించిన రిజర్వేషన్, ఎంపిక ప్రక్రియ, తుది నియామకంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆశావాహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## పాఠశాల సంఘటనపై ఎస్ఐ విచారణ

**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల2లో జరిగిన సంఘటనపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం ఎస్ఐ ఏడుకొండలు శనివారం పాఠశాలకు చేరుకుని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘటనకు సంబంధించిన వివరాలు ఎస్ఐ అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ నందిగామ సైదులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఉపాధ్యాయులు శేఖర్ లు జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలను ఎస్ఐ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేసు దర్యాప్తుపై విచారణ చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.




## ప్రశాంతంగా టిజిపిఎస్‌సి అసిస్టెంట్ సైంటిస్ట్ పరీక్ష

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** టీజీపీఎస్‌సి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని నేతాజీ నగర్‌లో ఉన్న ఎస్‌పిఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో అసిస్టెంట్ సైంటిస్ట్ అనలిస్ట్ గ్రేడ్2 పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.జిల్లాలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా,మొత్తం 185 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా,ఉదయం పరీక్షకు 122 మంది,మధ్యాహ్నం పరీక్షకు 117 మంది హాజరయ్యారని తెలిపారు.జిల్లా అధికారుల సమన్వయంతో పరీక్షను పకడ్బందీగా నిర్వహించామని,ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం పరీక్ష ప్రారంభం కాగానే కలెక్టర్ ఎస్పీఆర్ పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి,కేంద్ర ఇన్‌చార్జ్,జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్‌తో అభ్యర్థుల హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.పరీక్ష ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగిందని తెలిపారు.



## నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై కొరడా

**ప్రజాపక్షం/నల్లగొండ:** నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపార సంస్థలపై అధికారులు చర్యలు చేపట్టారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని బియ్యం,కిరాణా దుకాణాలు,వంట నూనెల వ్యాపార సంస్థల్లో లీగల్ మెట్రాలజీ,పౌరసరఫరాల శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపార సంస్థలపై నాలుగు కేసులు నమోదు చేశారు.

జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి,జిల్లా పౌరసరఫరాల అధికారులు,డీటీ సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. వ్యాపార సంస్థల్లో వినియోగిస్తున్న తూనికల పరికరాల ధృవీకరణ, ముద్రలు,తూనికలు,కొలతలకు సంబంధించిన నిబంధనల అమలును పరిశీలించారు. వినియోగదారులకు సరైన తూకం అందించడం, వ్యాపార లావాదేవీల్లో పారదర్శకతను పాటించడం, వినియోగదారుల హక్కులను పరిరక్షించడం లక్ష్యంగా తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. లీగల్ మెట్రాలజీ చట్టం2009, సంబంధిత నిబంధనలను ఉల్లంఘించిన వ్యాపార సంస్థలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## ఏదుల నుండి డిండికి సాగు నీరుపై హర్షం

### తెలంగాణ ప్రభుత్వం, సిఎం నిర్ణయం పట్ల హర్షం....సురేష్‌గౌడ్



**ప్రజాపక్షం/డిండి;** ఏదుల నుండి డిండి ప్రాజెక్టుకు 60 రోజుల పాటు రోజుకు 0.5టిఎంసిల చొప్పున 30టీఎంసిల నీటిని అందించాలని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటిసి మారుపాకుల సురేష్‌గౌడ్ శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సురేష్‌గౌడ్ మాట్లాడుతూ డిండి ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేసి ఎదుల నుండి డిండి ప్రాజెక్టులోకి నీళ్ల లిఫ్ట్ చేయడం ద్వారా దేవరకొండ, మునుగోడు ప్రాంతాల్లో సాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు ఫ్లోరోసిస్ బాధిత ప్రాంతాలకు ఉపశమనం కలుగుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కృషి చేసిన ఉమ్మడి జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## వార్డ్ మెంబర్స్ మండల అధ్యక్షుడిగా సాయికుమార్ ఎన్నిక



**ప్రజాపక్షం/మర్రిగూడ:** తెలంగాణ వార్డ్ మెంబర్స్ అసోసియేషన్ మండల నూతన కమిటీ ఎన్నిక మండలంలో స్టేట్ కోఆర్డినేటర్ పోగుల నాగార్జున రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ ఎన్నికలో మండల నూతన అధ్యక్షుడిగా లపంగి సాయికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంకం నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల రవి,మహిళా అధ్యక్షురాలిగా పోకల అరుణ, యూత్ ప్రెసిడెంట్‌గా నర్సింగ్ గణేష్ గౌడ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

## కార్మికులకు రూ. 10లక్షల ప్రమాదబీమా



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మండల పరిధిలోని బూరుగడ్డ మాచవరం గ్రామ పంచాయతీ సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా వారి భద్రతే ధ్యేయంగా గ్రామ సర్పంచ్ యరగాని రాధ నాగరాజు కృషి చేస్తున్నారు. శనివారం పారిశుద్ధ్య కార్మికులకు పోస్ట్ ఆఫీస్‌లో ఖాతా ఓపెన్ చేయించి పది లక్షల రూపాయల ప్రమాద బీమా చేయించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య, కార్యదర్శి పద్మ, పోస్టుమాన్ నాగేశ్వరరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కోర్టు వాయిదాలకు హాజరు కాని వ్యక్తి అరెస్టు




**ప్రజాపక్షం/చివ్వెంల :** కోర్టు వాయిదాలకు హాజరు కాకపోవడంతో న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాల మేరకు నల్ల లవన్ కుమార్‌ను అరెస్టు చేసినట్లు చివ్వెంల ఎస్ఐ వి. మహేశ్వర్ తెలిపారు. కోర్టు కేసులకు సంబంధించిన వాయిదాలకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. న్యాయస్థానం ఆదేశాలను పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.